ప్రజాశక్తి

శుక్రవారం 24 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎగస్త్రాలు వద్దు.. షటప్..

- డిప్యూటీ మేయర్‌పై కమిషనర్ ఆగ్రహం
- నార్ల ఆడిటోరియంపై గుంటూరు కౌన్సిల్‌లో గలభా
- పిపిపి పద్ధతిలో ఇచ్చేందుకు కౌన్సిల్‌లో ప్రతిపాదనలు
- కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే నిర్వహించాలన్న వైసిపి
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు ఆమోదం

కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం.. మాట్లాడుతున్న మేయర్, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం గురువారం వాడీవేడిగా జరిగింది. సమావేశానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షత వహించారు. బృందావన్ గార్డెన్స్‌లో నార్లతాతారావు ఆడిటోరియంను పిపిపి పద్ధతిలో అన్నమయ్య సేవా సమితి వారికి నిర్వహణ నిమిత్తం అప్పగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. 1999 నుంచి 2003 మధ్య కాలంలో చేపట్టిన ఆడిటోరియం పనులు అసంపూర్తిగా ఉన్నాయని, ఈ పనులను పూర్తి చేసి వచ్చిన ఆదాయంలో 60 శాతం నగరపాలక సంస్థకు, 40 శాతం అన్నమయ్య సేవాసమితికి వచ్చేలా అనుమతి మంజూరుకు ప్రతిపాదనలు సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ అంశాన్ని డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా తాను డిసెంట్ ఇస్తున్నానని మేయర్, కమిషనర్, కౌన్సిల్ కార్యదర్శికి అభ్యంతర పత్రాలను అందచేశారు. ఈ పత్రాలకు తనకు వెంటనే ఎక్నాలెడ్జ్‌మెంట్ పత్రం కావాలని డిప్యూటీ మేయర్ కోరగా అందుకు కమిషనర్ పులి శ్రీనివాసులు నిరాకరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం డిసెంట్ ఇచ్చే అధికారం సభ్యులకు లేదని చెప్పారు. ఏ

▶ 2లో

కొనసాగుతున్న ముసురు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గుంటూరు, తెనాలి, దుగ్గిరాల, కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు, తాడికొండ, చిలకలూరిపేట, పిడుగురాళ్ల. సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షాలకు పత్తి, కంది, ఇతర పంటలకు నష్టం వాటిల్లుతోంది. ముసురు పట్టి పైర్లకు చీడపీడలు సోకుతున్నాయి. తెగుళ్లు విజృంభిస్తున్నాయి. పత్తిపై ఇప్పటికే గులాబి పెరుగుతోంది. మరోవైపు చలి గాలులు పెరిగాయి. విద్యుత్ వినియోగం స్వల్పంగా తగ్గింది. జిల్లాలో దుగ్గిరాలలో అత్యధికంగా 74 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. గురువారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు తెనాలి డివిజన్‌లో భారీ వర్షం కురవడంతో జిల్లా అంతటా మధ్యాహ్నం నుంచి పాఠశాలలకు సెలవు ప్రకటించారు. సమాచారం లోపం వల్ల ప్రైవేటు పాఠశాలు సాయంత్రం వరకు కొనసాగాయి. వర్షాలపై అధికారులతో గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లా సమీక్షించారు. మరో మూడు రోజుల పాటు వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వర్షాలతో చిరు వ్యాపారుల ఉపాధికి గండి పడింది. రహదారులపై వ్యాపారం చేసే వారు ఇబ్బందులు పడుతున్నారు. కంకరగుంట, మూడు వంతెనల వద్ద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో నీటిని తోడించాలని అధికారులను ఎమ్మెల్యే మాధవి కోరారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.

సత్తెనపల్లి ప్రాంతంలో మిర్చి పొలంలో వాననీరు..

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-గుంటూరు : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో గురువారం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించారు. ప్రజలకు సహాయార్థం జిల్లా కలెక్టరేట్‌లో 0863-2234014 నంబరులో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని చెప్పారు. డివిజన్, మండలాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. వర్షాల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గండిపడే అవకాశం ఉన్న వాగులు, వంకలు, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, స్థానికంగా కురుస్తున్న వర్షాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు చేయాలన్నారు. చెరువులు, వాగులు, నదులు వాటి ప్రవాహం ఆధారంగా దాటటానికి, ఈదటానికి ప్రయత్నించొద్దని సూచించారు. వర్షాలున్నప్పుడు, తర్వాత కూడా తాగునీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కరెంట్ షాక్‌కు అవకాశం ఉన్న వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నవారిని తక్షణం ఆసుపత్రులకు తరలించాలని, అత్యవసర శస్త్ర చికిత్సలకు విద్యుత్ అంతరాయం ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, డిఆర్ఒ ఖాజావలి పాల్గొన్నారు.

రైల్వేకు భూసేకరణ సభ వాయిదా

- మార్కెట్ ధర ప్రకారం పరిహారం అడిగిన రైతులు - రూ.12 లక్షలిస్తామన్న అధికారులు
- గ్రామ సభలు పెట్టాలన్న కౌలురైతు సంఘం
- చట్టం కాపీ ఇస్తే పరిశీలిస్తామన్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - మేడికొండూరు

నడికుడి- గుంటూరు రైల్వే మార్గంలో భూసేకరణకు రైల్వే శాఖ సిద్ధమైన నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైల్వే భూసేకరణ గ్రామాల బాధితులతో సమావేశం గురువారం నిర్వహించారు. భూములు సేకరించనున్న గ్రామాలైన మందపాడు, విశదల, బండారుపల్లి గ్రామాలకు చెందిన బాధితులు మాట్లాడుతూ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలని అధికారులను కోరారు. అయితే రూ.12 లక్షలు ఇస్తారని ఆర్‌డిఒ బదులిచ్చారు. ఇందుకు రైతులు అభ్యంతరం తెలిపారు. ఇంత తక్కువ పరిహారమైతే తాము నష్టపోతామని చెప్పి.. మినిట్స్ పుస్తకంలో సంతకం చేయకుండా వెనుదిరిగడంతో సభను వాయిదా వేస్తున్నట్లు తహశీల్దార్ జి.రాఘవరావు ప్రకటించారు. ఇదిలా ఉండగా కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ మాట్లాడుతూ భూసేకరణ చట్టం-2013కు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూసేకరణ చేయనున్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి బాధితుల అభిప్రాయాలు సేకరించాలని కోరగా చట్టం కాపీని తమకు ఇస్తే పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్‌డిఒ అన్నారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, మందపాడు, విశదల, బండారుపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు

9 మంది గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-పొన్నూరు

పట్టణానికి సమీపంలో పిబిఎన్ కాలేజీ సమీపంలో డొంక రోడ్డులో గుబురు చెట్ల మధ్య గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న ముఠాపై పోలీసులు గురువారం దాడి చేశారు. మొత్తం 12 మందిని పోలీసులు గుర్తించగా వీరిలో ముగ్గురు పరారయ్యారు. 9 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి కిలోకుపైగా సరుకును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిని విచారణ చేయగా బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన ప్రసన్నకుమారి గంజాయి విక్రయిస్తున్నట్లు ప్రధాన నిందితుడు మర్రిసాయి మణికంఠరెడ్డి తెలిపాడు. మహిళ వద్ద గంజాయిని తీసుకుని కత్తి యశ్వంత్, పోలవరపు అజయ్, ఏకశిరి సూర్యనారాయణ, కంబాల శ్రీనాథ్‌రెడ్డి తదితరులకు విక్రయించినట్లు చెప్పాడు. వారు ఆ గంజాయిని తిరిగి షేక్ షబ్బీర్, ఆలూరి వెంకట మణిరత్నం, మోపర్తి దేవదాసు, ప్రసాదం తరుణ్ కుమార్, విన్నకోట భరత్ కళ్యాణ్ మొదలైన వారికి 5 గ్రాముల ప్యాకెట్ రూ.500 చొప్పున విక్రయించారని విచారణలో తేలినట్లు పట్టణ సిఐ ఎల్. వీరానాయక్, ఎస్ఐ వి.శ్రీహరి తెలిపారు. సాయి మణికంఠరెడ్డి, యశ్వంత్, సూర్యనారాయణ, శ్రీనాథ్‌రెడ్డి, షబ్బీర్, వెంకట మణిరత్నం, దేవదాసు, తరుణ్ కుమార్, భరత్ కళ్యాణ్‌ను అరెస్టు చేశామని, అజయ్, ప్రసన్నకుమారి, ప్రశాంత్ పరారీలో ఉన్నారని చెప్పారు.

587 అడుగుల వద్ద సాగర్ నీటిమట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నుండి 48,664 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో సాగర్ నుండి 48,664 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 33,130 క్యూసెక్కులు, కుడి కాల్వకు 7,033 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1,800, వరద కాల్వకు 300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.20 అడుగుల వద్ద ఉంది.

వచ్చేనెలలో బాధ్యతలు చేపట్టనున్న వీసీ?

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ రాజు వచ్చేనెలలో బాధ్యతలు స్వీకరించనున్నారు. అక్టోబర్ 8వ తేదీన సత్యనారాయణ రాజు నాగార్జున యూనివర్సిటీ వీసీగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. సత్యనారాయణ రాజు ప్రస్తుతం వీసీగా వ్యవహరిస్తున్న విశ్వవిద్యాలయంలో కీలక కార్యక్రమాల కారణంగా జాప్యమవుతోంది. అక్టోబర్ 16వ తేదీన ఆ యూనివర్సిటీ స్నాతకోత్సవం కారణంగా రిలీవ్ కాలేకపోయారు. అక్టోబర్ 27వ తేదీన విశ్వవిద్యాలయంలో రైతులతో కీలక కార్యక్రమ నిర్వహణ పనులలో ఆయన నిమగ్నమై ఉన్నారు. రైతులతో జరిగే కార్యక్రమం అనంతరం రిలీవ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అనంతరం బెనారస్ హిందూ యూనివర్సిటీలో రిపోర్ట్ చేయవలసి ఉంది. అక్కడ పనులను పూర్తి చేసుకొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీగా నవంబర్ మొదటి లేదా రెండో వారంలో బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే వర్సిటీలోని కొందరు అధికారులు వీసి రారంటూ ప్రచారం చేస్తున్నారు.

ఇన్‌ఛార్జి వీసీ నియామకం జరిగేనా...

నూతన వీసి బాధ్యతలు స్వీకరణలో జాప్యం నేపథ్యంలో ఇన్‌ఛార్జి వీసిగా నియామకం కోసం ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వర్సిటీకి సంబంధించిన అనేక ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయంటూ వర్సిటీ అధికారులు ఉన్నత విద్యా మండలికి సమాచారం అందించి ఇన్‌ఛార్జి వీసీని నియమించాలని కోరినట్లు సమాచారం. ఈనెల అక్టోబర్ 8న నూతన వీసి నియామకంతో పాటు అప్పటివరకు ఇన్‌ఛార్జి వీసిగా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ గంగాధరరావును ఆ స్థానం నుండి తొలగిస్తూ ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆయన్ను తిరిగి నియమిస్తారని ఒకవైపు ప్రచారమవుతుండగా మరోవైపు ఉన్నత విద్యా మండలికి చెందిన ఒక అధికారి ఇన్‌ఛార్జిగా ఇన్చార్జిగా వస్తున్నారంటూ వర్సిటీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

మరోవైపు వీసీ లేనికారణంగా పలు కీలక దస్త్రాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇన్చార్జి వీసి లేకుండా రెండు వారాలు గడవడంతో వర్సిటీ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. పూర్తిస్థాయి వీసి బాధ్యతలు చేపట్టకుండానే ఇన్చార్జి వీసిగా ఉన్న గంగాధర్ రావు రిలీవ్ అయ్యారు. రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చినప్పటికీ సాధారణంగా వర్సిటీకి వీసీని నియమించే క్రమంలో అప్పటికి ఉన్న ఇన్‌ఛార్జి వీసీని రిలీవ్ చేస్తూ నూతన వీసికి నియామక ఆదేశాలు జారీ చేస్తారు. అయితే పూర్తిస్థాయి వీసి బాధ్యతలు చేపట్టే వరకు వీసీగా కొనసాగుతారు. సమాచారం లోపం కారణంగానే వర్సిటీ ఇన్చార్జి వీసి రిలీవ్ అయినట్లు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో నూతనంగా ఇన్చార్జి నియామకం జరపాలా..? లేదా? అనే ఆలోచనలు అధికారులలో జరుగుతున్నాయి. కీలక నిర్ణయం తీసుకోవడానికి సంబంధించిన కీలక రాష్ట్ర ప్రజాప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో మరింత సందిగ్ధత ఏర్పడింది.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు

పెన్షనర్లకు ఇహెచ్‌ఎస్ కార్డు ప్రయోజనాలు నెరవేరాలి

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కింద తీసుకున్న హెల్త్ కార్డ్ వల్ల ప్రయోజనం ఉండడం లేదని, ప్రస్తుతం వాటి పూర్తి ప్రయోజనం నెరవేరేలా పెన్షనర్లకు ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదె రామకృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్స్ కార్యాలయంలో తాత్కాలిక అధ్యక్షులు వెంకట రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రులు పెద్ద జబ్బులకు సంబంధించి రీయింబర్స్‌మెంట్ తీసుకోమంటున్నారని, దీనివల్ల పెన్షనర్లు ఆర్థికపరమైన అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం పట్ల తగిన ఉత్తర్వులు మంజూరు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన డిఆర్ పెంపు సవరణ ఉత్తర్వుల పట్ల సమావేశం హర్షం ప్రకటించింది. సమావేశంలో గౌరవాధ్యక్షులు మర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, జాయింట్ సెక్రటరీ గౌస్, సుబ్బారావు, కిరీటి రెడ్డి, సాధనాల, లక్ష్మణరావు, పాణి, నారాయణ, మాబు పాపిరెడ్డి పాల్గొన్నారు.

కార్తీకమాస వన సమారాధన కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కారంపూడి

కార్తీక మాస వనసమారాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 8 గంటలకు అంకాలమ్మ తల్లి గుడి వద్ద నుండి బస్సులు బయలుదేరనుండగా, 9 గంటలకు స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింగరట్ల దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరగనున్నాయని తెలిపారు. 12 గంటలకు కార్తీకమాస వన భోజనం, తదుపరి సంగీత విభావరి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎస్‌పిఆర్ కృష్ణ, శ్రీ వాసవి అన్న ప్రసాదం కమిటీ ఫౌండర్ బవిరిశెట్టి రామారావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల పవన్‌సాయి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చలవాది మాధవ్, సూరే సుబ్రహ్మణ్యం, ఆతుకూరి గోపి పాల్గొన్నారు. ఆర్యవైశ్య పెద్దలు చితిరాల వెంకట కోటేశ్వరరావు, యక్కల శ్రీనివాసరావు, కొత్త నరసింహారావు, యువజన సంఘ నాయకులు కరాలపాటి సాయి హాజరయ్యారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి - కారంపూడి

పరిశ్రమల పనితీరుపై స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం పారిశ్రామిక సందర్శనకు వెళ్లారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర్యంలో పెద్ద పెద్ద పరిశ్రమలలో యంత్రాలు పనిచేయు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కారంపూడి సమీపంలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీని గురువారం సందర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సుజాత ఇతర అధ్యాపక సిబ్బంది బి.స్వాతి, షేక్. గౌహరునిస్సా, శైలజ,వెంకటేశ్వర్లు.శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఇన్‌ఛార్జి వి.రాజేంద్రప్రసాద్, వర్కర్స్ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణను, 28న పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపట్టనున్న ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ పోస్టర్‌ను నరసరావుపేటలోని వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. రూ.లక్షల కోట్లు విలువ చేసే మెడికల్ కళాశాలను తక్కువ ధరకు సింగిల్ టెండర్‌తో అమ్ముతున్నారని, ఎకరా 99 పైసలకు, ఏడాదికి రూ.4 వేలు అద్దె ప్రకారం ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతి తీసుకొచ్చి 5 మెడికల్ కళాశాలను నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. మెడికల్ కళాశాలల అభివృద్ధికి నిధులు లేవని పి3 అంటూ ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, కోటి సంతకాల సేకరణ చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా, నాయకులు అచ్చి శివకోటి, నిడమానూరి సురేంద్ర, పడాల శివారెడ్డి, కనకా పుల్లారెడ్డి,ఎన్.కె ఆంజనేయులు, ఉప్పుతోళ్ల వేణు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జవానుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి నాదెండ్ల

రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సైనికుణ్ణి యువకుడు గుర్తించి ఆస్పత్రిలో చేర్పించాడు. మండలంలోని సాతులూరు కొళ్లఫారం వద్ద బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తున్న సైనికుడు వస్తుండగా రోడ్డుపైన కుక్క అడ్డం వచింది. దాన్ని తప్పించే క్రమంలో సైనికుని వాహనం కిందపడిపోవడంతోపాటు చాలా దూరం వరకు బౌక్ ఈడ్చుకుంటూ వెళ్లింది. సైనికుడు మత్తకంపలో పడ్డారు. చాలా సేపటి వరకూ ఎవరూ గమనించలేదు. అయితే అరగంట తర్వాత సైనికుని ఆహాకారాలు విన్న సత్తెనపల్లికి చెందిన గణేష్ అనే యువకుడు 108 ద్వారా ఆస్పత్రికి తరలించాడు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : పలు గ్రామాలలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ శివసుబ్రహ్మణ్యం కోరారు. వాగులు పొంగి చప్టాలపైకి నీరు ప్రవహిస్తున్న పల్లపు ప్రాంతంలోకి నీరు ప్రవహిస్తుంటుంటే 7032983510 నంబర్‌కు వాట్సప్ ద్వారా తెలపాలన్నారు.

ఎగస్ట్రాలు వద్దు.. షటప్..

అంశంపైనైనా అభ్యంతరం, వ్యతిరేకత వ్యక్తపరిచే అధికారం సభ్యులకు ఉంటుందని బాల వజ్రబాబు వాదించారు. నార్ల ఆడిటోరియంపై ప్రజా ప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు లేకుండానే కమిషనర్ మొత్తం కథ నడిపిస్తున్నారని వజ్రబాబు ఆరోపించారు. అంతేగాక కమిషనర్ ఏకకాలంలో మూడు పాత్రలు పోషిస్తున్నారని, మేయర్‌ను కూడా ఆయనే నిర్దేశిస్తున్నారని వజ్రబాబు ధ్వజమెత్తారు. తాను ఇచ్చిన డిసెంట్‌ను తీసుకోవడని, ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ఇవ్వరాదని మీరు ఎలా ఆదేశిస్తారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కమిషనర్‌కు వజ్రబాబుకు మధ్య వాగ్వాదం జరిగింది. ఒక దశలో కమిషనర్ ఆవేశంతో ఎగస్ట్రాలు మాట్లాడద్దు... షటప్ యువర్ మౌత్... కంట్రోల్ యువర్ సెల్ఫ్ అని ఆవేశంగా అన్నారు. దీంతో సమావేశంలో ఒక్క సారిగా అలజడి చెలరేగింది. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం జోక్యం చేసుకుని సభా నిర్వహణ అదుపు తప్పుతుందని మేయర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. వెంటనే వజ్రబాబు మైకును మేయర్ కట్ చేయించారు. తన మైకు కట్ చేసే అధికారం లేదని వజ్రబాబు అన్నారు. కార్పొరేషన్ విలువైన భవనాన్ని, స్థలాన్ని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. పలువురు వైసిపి కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, రోషన్ కూడా కార్పొరేషన్‌కు చెందిన స్థలాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే ఈ ఆడిటోరియం నిర్వహించాలని, పేదలకు శుభ కార్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పేదలకు రూ.10 వేలకు ఆడిటోరియం ఇచ్చేలా చూడాలన్నారు. అయితే ఇందుకు టిడిపి సభ్యులు శ్రీరాం ప్రసాద్, బాలాజీ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేదలకు కావాలంటే మరోచోట నిర్మించాలన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్, గళ్ల మాధవి స్పందించలేదు.

ప్రతి రూపాయికీ లెక్కలు చెప్పాలి : ఎమ్మెల్యే మాధవి

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికారుల తీరును ఎమ్మెల్యే గళ్లా మాధవి తప్పుబట్టారు. నగర అభివృద్ధి పనులపై ఖర్చుల విషయంలో పారదర్శకత లేదని, ఎక్కడ ఎంత ఖర్చు జరుగుతుందో ఎవరికి తెలియడం లేదని అన్నారు. మొక్కల నాటడం కోసం రూ.55 లక్షలన్నారు.. ఇంకొక పనికి రూ.80 లక్షలన్నారు.. కానీ లెక్కలు స్పష్టంగా లేవు. డీసిల్టేషన్ పనుల బిల్లులు చెల్లించటం లేదు. కొన్ని పనులు పూర్తికాకపోయినా బిల్లులు క్లియర్ అవుతున్నాయి. తన నియోజకవర్గంలో రూ.100 కోట్ల పనులు జరిగితే ఇప్పటివరకు రూ.రెండు కోట్లకే బిల్లులు క్లియర్ అయ్యాయి... అని అన్నారు. 300 మంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ పోర్టల్‌లో నమోదు కాలేదని, కొందరికి ఆమోదం రాలేదని, ఇంకొందరికి బిల్లులు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయని అన్నారు. తదుపరి కౌన్సిల్ సమావేశానికి ముందే ఆదాయం, ఖర్చు, పనుల వివరాలను పూర్తి పారదర్శకతతో సభ ముందుంచాలని డిమాండ్ చేశారు.

నిధులపై స్పష్టత లేదు : ఎమ్మెల్యే రామాంజనేయులు

నగరపాలక సంస్థలో అభివృద్ధికి నిధులపై స్పష్టత లేదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే రూ.20 కోట్లకే డబ్బులు వస్తున్నాయన్నారు. బిల్లులు సకాలంలో రావడం లేదన్నారు. ఒక్కో కాంట్రాక్టరుకు 25 నుంచి 40 పనుల వరకు వస్తున్నాయని, బిల్లులు రాక కొన్నిపనులు ఆపేస్తున్నారని, దీనిలో మార్పులు జరగాలని అన్నారు. ఒక్కరికే అన్ని పనులు కట్టబెట్టడం తగదన్నారు. గళ్లా మాధవి వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. శివారు గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామానికో రిజర్వాయర్ నిర్మించాలని, గోరంట్ల రిజర్వాయర్ ద్వారా పూర్తి స్థాయిలో నీరు ఇవ్వాలని కోరారు.

మెప్మా దుకాణాల కేటాయింపు అస్పష్టత : నశీర్

మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా దుకాణాల ఏర్పాటుకు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్‌ల ఏర్పాటుపై స్పష్టత లేదని ఎమ్మెల్యే నశీర్ విమర్శించారు. ఆటోనగర్‌లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న దుకాణదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు.

తాగునీరు, డ్రైనేజ్ పై దృష్టి పెట్టాలి : మేయర్

రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక మీదట ఈ రెండు అంశాల్లోనే అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించాలన్నారు. మెప్మా బజార్లు ఏర్పాటు వల్ల ఎవరికీ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

నల్లపాడు రిజర్వాయర్ నిర్మించాలి : ఎమ్మెల్సీ ఏసురత్నం

తాగునీటి ఎద్దడి పరిష్కారం కావాలంటే నల్లపాడు చెరువులో భారీ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం చెప్పారు. ఇందుకు రూ.200 కోట్ల వరకు ఖర్చవుతాయని, ఈ నిధులు కేటాయించాలని కోరారు. కృష్ణానది నుంచి నేరుగా పైపు లైను ద్వారా నల్లపాడుకు నీరు తెచ్చి విలీన గ్రామాలకు, శివారు ప్రాంతాలకు నీరిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు శ్రీరాం ప్రసాద్, మానం పద్మశ్రీ, ఎస్.బాలాజీ మాట్లాడారు.

కొల్లా రామన్‌కు ఘన నివాళి

మాట్లాడుతున్న డాక్టర్ రాజారావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రామన్ సంస్మరణ సభ గురు వారం పెదనందిపాడు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయ కులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మన్నవ హరి ప్రసాద్, నల్లమడ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లా రాజమోహన్రావు, యార్లగడ్డ అంకమ్మ చౌదరి మాట్లాడుతూ కొల్లా రామన్ నల్లమడ రైతు సంఘం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారని తెలిపారు. గుంటూరు ఛానల్ పొడి గింపు కోసం జరిగిన ఉద్యమంలో వారు చేసిన కృషి మరువలేనిది అన్నారు. అనేక రైతు, ప్రజా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. వారి మృతి వారి కుటుంబానికే కాక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం మనం వారికి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. కార్యక్రమ ంలో కొల్లా నవ్య శ్రీ, కొల్లా వెంకయ్య చౌదరి, కొల్లా ప్రకాష్, కుర్రా హరిబాబు, నల్లమోతు రాజేంద్ర పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నాయకులు గురు వారం లబ్ధిదారులకు అందజేశారు. పెనుమాక గ్రామానికి చెందిన బోనం ప్రభాకర రెడ్డికి రూ. 2,34,562 , మన్నవ మాలతికి రూ.1,42,000 లు, అల్లు మాధవికి రూ. 30,028 వేల విలువైన చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాలేపు వీరేంద్రనాథ్ (బాబీ), పఠాన్ జానీ ఖాన్, షేక్ ఆయూబ్,షేక్ ఖాదర్, కోట పథ్వి,బాణావత్ నాగరాజు నాయక్, నేనావత్ శ్రీను నాయక్, కొల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరతకు ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాల యంలో రైతు శిక్షకులకు శిక్షణ గురు వారం ప్రారంభమైంది. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పంటలో సస్య రక్షణ చర్యలు చేపడితే పంటలకు పురుగు, కీటకాలు దరి చేరవని, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి సూచనలు చేశారు. పంటపై ఆశించే పురుగు ఉధృతి ఎక్కువ ఉంటే మాత్రమే పురుగు మందులు వాడాలని, అవసరానికి మించి రసాయన ఎరువులు వాడరాదని చెప్పారు. రసా యనాల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించడం, అంతర పంటల సాగు విధానం అనుసరించడం ద్వారా చీడపీడల ఉధృతి తగ్గించవచ్చని, పంట నష్టాలు నివారించవచ్చని చెప్పారు. రైతు శిక్షకులు తమ పరిధిలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి మాట్లాడుతూ జిల్లాను 190 క్లస్టర్లుగా విభజించి ప్రతి క్లస్టర్‌కు ఒక రైతు శిక్షకుడిని నియమించామని, రానున్న రోజుల్లో ప్రతి క్లస్టర్లో 125 మంది రైతులు 125 ఎకరాల విస్తీర్ణంలో రసాయన రహిత పంటలు సాగు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. భూమిని 365 రోజులు కప్పి ఉంచడం ద్వారా భూమి సజీవమవుతుందని, భూసారం పెరుగుతుందని తద్వారా రసాయన ఎరువులపై ఆధార పడకుండా పంటలు పండించవచ్చని అన్నారు. ఎరువుల కొరతకు ప్రకతి వ్యవసాయమే శాశ్వత పరిష్కారమన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, జిల్లా సిబ్బంది సైదయ్య, అప్పలరాజు, నందకుమార్, మేరీ పాల్గొన్నారు.

కుడికాల్వలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి సమీపంలోని నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ ఈటీ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం గుర్తించినట్లు ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీసి శవ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు గీతల చొక్కా, ప్యాంటు ధరించి ఉన్నాడని వయసు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని చింతలపూడి గ్రామ సమీపంలో తెనాలి మంగళగిరి రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు గురువారం మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మృతుడి చేతిపైన పచ్చబొట్టు ఉందని, కొల్లిపర మండలం పాత బొమ్ము వారి పాలెం గ్రామానికి చెందిన భీమవరపు శివయ్య(69)గా గుర్తించామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం విజయవాడ వారి అడ్రస్ మీద రిజిస్ట్రేషన్ అయినప్పటికీ మృతుడు కొనుగోలు చేశాడని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని తెలిసినది.

రేకుల షెడ్డు తొలగింపు

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల కేంద్రమైన తుళ్లూరులో సర్వే నెంబర్ 78లో గీతా మందిరం పక్కన చెరువు కట్టపై వినాయకుని విగ్రహం ఏర్పాటుకు నిర్మించిన రేకుల షెడ్డును హైకోర్టు ఆదేశాల మేరకు అధి కారులు గురువారం తొలగించారు. వినాయకుని విగ్రహం ఏర్పాటుకు రేకుల షెడ్డు నిర్మించిన అంశంపై టిడిపిలో రెండు వర్గాల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. వ్యవహారం కోర్టు వరకు వెళ్ళింది. దీంతో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు రేకుల షెడ్డు తొలగించారు. తహశీల్దార్ హరి బాబు, ఎంపిడివో శిల్పా, సిఐ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీతలు: 1(ఎ) మెస్సర్స్ ఎన్.ఎం. ఋణగ్రహీతలు: ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్, డి.నెం.40-9-101/3, బెంజ్ సర్కిల్ దగ్గర, సాయి నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **1(బి) శ్రీ నాదెండ్ల హరి రామకృష్ణ (మరణించిన),** మేనేజింగ్ పార్టనర్ ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్య వారసులు శ్రీమతి ఒడిగినేని శివ లీలారాణి (సీనియర్ అసోసియేట్), భర్త: నాదెండ్ల హరి రామకృష్ణ (లేట్), ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేస్తున్నారు, లాల్‌గూడ బ్రాంచి, డి.నెం. 12-5-35, బి/2, మర్రిదీప్, తార్నాక దగ్గర, సికింద్రాబాద్, తెలంగాణ-500017. **1(సి) శ్రీ మండలనేని పవన్ కుమార్ (భాగస్వామి),** తండ్రి: ఎం.నాగేశ్వరరావు, ఆర్/ఓ. డి.నెం. 26-41-103, 4వ లైన్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **సహ-ఋణగ్రహీతలు/హామీదారులు: 2(ఎ) శ్రీ మండలనేని పవన్ కుమార్ (హామీదారు),** తండ్రి: ఎం. నాగేశ్వరరావు, ఆర్/ఓ. డి.నెం.26-41-103, 4వ లైన్, ఏటి అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **2(బి) శ్రీ మండలనేని జగదీష్ కుమార్ (హామీదారు),** తండ్రి:ఎం.నాగేశ్వరరావు, ఆర్/ఓ డి.నెం. 26-41-103, 4వ లైన్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **2(సి) శ్రీమతి మండలనేని నాగలీల (హామీదారు),** తండ్రి: ఎం.నాగేశ్వరరావు, ఆర్/ఓ డి.నెం. 26-41-103, 4వ లైన్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **2(డి) శ్రీమతి మండలనేని ఝాన్సీలక్ష్మి (హామీదారు),** భర్త: ఎం.నాగేశ్వరరావు, ఆర్/ఓ డి.నెం. 26-41-103, 4వ లైన్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ ఎన్.ఎం. ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 27-12-2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 24-06-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తుల వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డ్ నెం. 17, కొత్త వార్డ్ నెం. 32, బ్లాక్ నెం. 4, టి.ఎస్.నెం.68, ఎండార్స్‌మెంట్ బేరింగ్ ప్రకారం టి.ఎస్.ఏ.నెం.163598/2018-19/జి3, ఎఫ్.ఎల్.ఆర్.నెం. 243/2019/టి.ఎస్.ఐ, టి.ఎస్.నెం. 68/1, పాత డి.నెం. 89/ఈ, అసెస్‌మెంట్ నెం. 40994, డి.నెం. 28-1-78 లో 232.00 చ.గ.లు లేదా 193.98 చ.మీ.ల విస్తీర్ణంతో శ్రీ మండలనేని నాగేశ్వరరావు (లేట్), తండ్రి: ముత్యాలు పేరున ఏసిసి షీట్ షెడ్. **హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 7492/1998 ప్రకారం, తేదీ: 30.09.1998): డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు:** కల్వగుంట అన్నపూర్ణమ్మ & ఇతరుల ఆస్తి, **పడమర:** రాఘవయ్య గారి కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** మిగిలిన విక్రేతల ఆస్తి, **దక్షిణం:** రోడ్డు. **ప్రస్తుతం గ్రౌండ్‌లో: తూర్పు:** పెట్రోల్ బంక్ యొక్క ఆస్తి (పడగొట్టబడినది), **పడమర:** స్కై లైన్ అపార్ట్‌మెంట్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నెం. 7497/1998), **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు (బి.టి.).

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డ్ నెం. 17, కొత్త వార్డ్ నెం. 32, బ్లాక్ నెం. 4, టి.ఎస్.నెం.68, ఎండార్స్‌మెంట్ బేరింగ్ ప్రకారం టి.ఎస్.ఏ.నెం.163598/2018-19/జి3, ఎఫ్.ఎల్.ఆర్.నెం. 243/2019/టి.ఎస్.ఐ, టి.ఎస్.నెం. 68/1, పాత డి.నెం. 89/ఈ, అసెస్‌మెంట్ నెం. 40994, డి.నెం. 28-1-78 లో 235.0 చ.గ.లు లేదా 196.49 చ.మీ.ల విస్తీర్ణంతో శ్రీ మండలనేని జగదీష్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు (లేట్) మరియు శ్రీ మండలనేని పవన్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు (లేట్) పేరున ఉమ్మడి ఏసిసి షెడ్. **హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 7497/1998 ప్రకారం, తేదీ: 30.09.1998 & రిజిస్టర్డ్ రిలీజ్ ఆఫ్ రైట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3510/2019, తేదీ:08.04.2019): డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు:** కల్వగుంట అన్నపూర్ణమ్మ & ఇతరుల ఆస్తి, **పడమర:** రాఘవయ్య గారి కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** మండలనేని నాగేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం:** మండలనేని నాగేశ్వరరావు గారి ఆస్తి. **ప్రస్తుతం గ్రౌండ్‌లో: తూర్పు:** పెట్రోల్ బంక్ యొక్క ఆస్తి (పడగొట్టబడినది), **పడమర:** స్కై లైన్ అపార్ట్‌మెంట్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నం. 1262/1999), **దక్షిణం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నెం. 7492/1998).

ఐటమ్ నెం.3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డ్ నెం. 17, కొత్త వార్డ్ నెం. 32, బ్లాక్ నెం. 4, టి.ఎస్.నెం.68, ఎండార్స్‌మెంట్ బేరింగ్ ప్రకారం టి.ఎస్.ఏ.నెం.163598/2018-19/జి3, ఎఫ్.ఎల్.ఆర్.నెం. 243/2019/టి.ఎస్.ఐ, టి.ఎస్.నెం. 68/1, పాత డి.నెం. 89/ఈ, అసెస్‌మెంట్ నెం. 40994, డి.నెం. 28-3-48/ఏ లో 281.50 చ.గ.లు లేదా 235.37 చ.మీ.ల విస్తీర్ణంలో గల ఏసిసి షెడ్ శ్రీ మండలనేని జగదీష్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు (లేట్) గారి పేరున కలదు. **హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1262/1999, తేదీ: 04.03.1999 ప్రకారం): డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు:** కల్వగుంట అన్నపూర్ణమ్మ & ఇతరుల కాంపౌండ్ గోడ, **పడమర:** జి. రాఘవయ్య & ఈ ఆస్తి మధ్య ఉమ్మడి కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** ఎం. పవన్ కుమార్ గారి ఆస్తి, **దక్షిణం:** మల్లెల కోటేశ్వరమ్మ గారి ఆస్తి. **ప్రస్తుతం గ్రౌండ్‌లో: తూర్పు:** పెట్రోల్ బంక్ యొక్క ఆస్తి (పడగొట్టబడినది), **పడమర:** స్కై లైన్ అపార్ట్‌మెంట్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నెం. 1263/1999), **దక్షిణం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నెం. 7493/1998).

ఐటమ్ నెం.4: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డ్ నెం. 17, కొత్త వార్డ్ నెం. 32, బ్లాక్ నెం. 4, టి.ఎస్.నెం.68, ఎండార్స్‌మెంట్ బేరింగ్ ప్రకారం టి.ఎస్.ఏ.నెం.163598/2018-19/జి3, ఎఫ్.ఎల్.ఆర్.నెం. 243/2019/టి.ఎస్.ఐ, టి.ఎస్.నెం. 68/1, పాత డి.నెం. 89/ఈ, అసెస్‌మెంట్ నెం. 40994, డి.నెం. 28-3-48/ఏ లో 281.50 చ.గ.లు లేదా 235.37 చ.మీ.ల విస్తీర్ణంలో గల ఏసిసి షెడ్ శ్రీ మండలనేని పవన్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు (లేట్) గారి పేరున కలదు. **హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1263/1999, తేదీ: 04.03.1999 ప్రకారం): డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు:** కల్వగుంట అన్నపూర్ణమ్మ & ఇతరుల కాంపౌండ్ గోడ, **పడమర:** జి. రాఘవయ్య & ఈ ఆస్తి మధ్య ఉమ్మడి కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** మున్సిపల్ గల్లీ వైపు ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ గోడ, **దక్షిణం:** ఎం.జగదీష్ కుమార్ గారి ఆస్తి. **ప్రస్తుతం గ్రౌండ్‌లో: తూర్పు:** పెట్రోల్ బంక్ యొక్క ఆస్తి (పడగొట్టబడినది), **పడమర:** స్కై లైన్ అపార్ట్‌మెంట్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు (సి.సి), **దక్షిణం:** దరఖాస్తుదారు యొక్క ఆస్తి (డాక్యుమెంట్ నెం. 1262/1999).

డిపాజిటర్లు పైన పేర్కొన్న నాలుగు ప్లాట్లను ఒకే ప్లాట్‌గా విలీనం చేశారు, దీని మొత్తం విస్తీర్ణం 1030 చ.గ.లు మరియు దానిపై ఏసిసి రూఫ్ ఇండస్ట్రియల్ షెడ్ నిర్మించబడింది మరియు మొత్తం స్థలం యొక్క హద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి. **తూర్పు:** పెట్రోల్ బంక్ (ఇప్పుడు కూల్చివేయబడింది)-181'7", **పడమర:** స్కైలైన్ అపార్ట్‌మెంట్-181'6", **ఉత్తరం:** మున్సిపల్ సిసి రోడ్డు-51'6". **దక్షిణం:** మున్సిపల్ బి.టి. మెయిన్ రోడ్డు - 50'7". స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 232.00 చ.గ.లు + 235.00 చ.గ.లు. + 281.50 చగ.లు + 281.50 చ.గ.లు = 1030 చ.గ.లు.

తేది: 04-10-2025 | **ప్రదేశము: విజయవాడ**

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,
ఇ.పి. నెం. 93/2015 ఇన్ ఓ.యస్.నెం. 12/2012

బిట్వీన్ :
రామాయణం యానయ్య ....డి. హెచ్.ఆర్.
ఎదిరి
1. కుంచా మస్తానమ్మ (డైడ్)
2. కుంచా శ్రీనివాసరావు వగైరాలు ...... జె.డి.ఆర్స్.

టు:
2. కుంచా శ్రీనివాసరావు, S/o. లేటు వెంకట్రామయ్య కాపిటల్ టవర్స్, ప్లాటు నెం.24, హెరీండా షోరూం ప్రక్కన తాడేపల్లి, గుంటూరు జిల్లా.
3. పి. శ్రీదేవి, భర్త రంగారావు, యల్.ఐ.సి. డెవలప్మెంట్ ఆఫీసర్, తల్లి : కుంచా మస్తానమ్మ, ప్రశాంత అపార్ట్మెంటు, ప్లాట్ నెం. 8, పైడియ్య వీధి, లబీ పేట, విజయవాడ.

అండర్ ఆర్డర్ 21, రూలు 64 & 64 సి.పి.సి. ప్రకారం నోటీసు

పై నెంబరు ఇ.పి.లో మీకు ఎన్నిసార్లు వేలం షరతులు నిర్ణయించుటకు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండగా కావాలని కాలయాపన చేయుచున్నారు. కాబట్టి శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని ఉత్తర్వులు ఇచ్చినందున మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసులు పంపించటమైనది. కాబట్టి మీరు తేది 31-10-2025న శ్రీ కోర్టువారి దివ్యసముఖమున హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు ఎక్సుర్టీగా తీర్మనించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా : 31-10-2025

ఇట్లు,
ఆరిమండ రామిరెడ్డి
వేమూరి రాజశేఖర్,
డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాదులు
తెనాలి, సెల్ నెం. 9440227079

దావా నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.1469/2021మరియు ఐ.ఎ.నెం.380/2021

బిట్వీన్:
మోదేపల్లి రవీంద్ర బాబు ... వాది(పిటీషనరు)
మరియు
గంజికుంట సాంబశివరావు ...ప్రతివాది(రెస్పాండెంటు)

టు,
గంజికుంట సాంబశివరావు , తండ్రి.చెంచయ్య, నివాసం డోర్ నెం.3-28-41/8/2, 4వలైను బృందావన్ గార్డెన్స్,గుంటూరు (సిటీ & జిల్లా)-522006

పై నెంబరు దావా ఒ.యస్.నెం.1469/2021లో ప్రతివాది మరియు ఐ.ఎ.నెం.380/2021 ఇన్ ఓ.యస్. నెం.1469/2021 పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/ నోటీసులు ఎన్ని సార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు /నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టు వారు ది:03-11-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును . లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:03-11-2025

కొల్లా వెంకట రఘునాథ్,
వాది(పిటీషనరు) తరపు అడ్వకేట్
పట్టాభిపురం,గుంటూరు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P. No. 577 / 2023

Between:
Battula Rukku. ... Petitioner
And
Gaddam Satyavathi & Others ...Respondents

To,
R-1: Gaddam Satyavathi, W/o. Lakshmi Narayana R/o.D.No.1-270/2, Venigandla Village, Peda Kakani Mandal, Guntur District.
(Owner of the Auto No. Ap 07 TE 4671)
R-3: Gaddam Siva Prasad,S/o.Lakshmi Narayana,1/1, Maddirala Colony, Guntur City, Guntur Dt. **(Driver of Auto No. AP 07 TE 4671)**
R-4: Challa Kumara Swamy, S/o.Viswanadham Mandadi,D.No.8-269, Satyanarayana Puram,Tirupathi Town, Chitoor District,
(Owner-cum-driver of the lorry AP 03 W 5665)

పై నెంబరు O.Pని పిటీషనరు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ దాఖలుచేయగా సదరు పిటీషన్‌లో 1,3&4వ రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు నోటీసులు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది: 04-11-2025** కి వాయిదావేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-11-2025.

కె. శివ ప్రసాద్, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 9848119447

పొలాల్లో వాననీరు.. ఉరకెత్తుతున్న పైరు..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తాజా వర్షాలకు సత్తెనపల్లి ప్రాంతంలోని పత్తి, మిర్చి పొలాల్లో వర్షపు నీరు నిలిచి పైర్లు ఉరకెత్తే ప్రమాదం ఏర్పడింది. గతేడాది మద్దతు ధరలు దక్కక మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు సమృద్ధిగా పట్టడంతో పత్తి, మిర్చి సాగు చేశారు. పంటలు బాగా పండి గతేడాది వచ్చిన నష్టాలను పూడుస్తాయని భావిస్తున్న తరుణంలో తాజా వాన ఆశలకు గండికొట్టింది. గతేడాది మిర్చి ధరల అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది సత్తెనపల్లి నియోజకవర్గంలో పత్తి సాగు పెరిగింది. 10 వేల ఎకరాల్లో మిర్చి, 22 వేల ఎకరాల్లో పత్తి సాగయ్యాయి. ప్రస్తుత వానలకు పత్తి పైరు ఉరకెత్తతడంతోపాటు గూడ, పూత రాలిపోయింది. కొన్ని పొలాల్లో పత్తి కాయలు పగలటంతో వాటిలోకి నీరు చేరి కాయలు కుళ్లిపోయాయి. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు ఆ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. మిర్చి పొలాల్లో నీరు చేరి మొక్కలు ఎర్రబారి ఉరకెత్తుతున్నాయి. తాము ఇప్పటికే కౌలు కాకుండా ఎకరాకు రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు మళ్లీ నష్టాలే ఎదురవుతాయని రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

పత్తి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

మండలంలోని గుడిపూడి గ్రామంలో పత్తి పొలాలను

పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు గురువారం పరిశీలించారు. నీరు నిలిచిన పొలాల్లో అధిక నీటిని తీసివేయాలని, మొక్కలు చనిపోవడం గమనిస్తే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండజిమ్ ఒక గ్రామును లీటర్ నీటికి వేర్లు తడిచేలా పోయాలని, ఎకరాకు 20 కిలోల నత్రజని, 10 కిలోల పొటాష్ ఎరువు వేసుకోవాలని సూచించారు. 19:19:19 లేదా 13:0:45 మందును 10 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారీ చేయాలన్నారు. రైతులు అందరూ సామూహికంగా లింగాకర్షణ బుట్టలు ఒక ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వీటిద్వారా గులాబీ రంగు పురుగు ఉధతిని గమనించవచ్చని చెప్పారు. పచ్చదోమ, తెల్లదోమ ఉధృతిని గమనిస్తే ఇమిడాక్లోప్రిడ్ 100 మిల్లీలీటరును ఎకరాకు లేదా థియామెథాక్సామ్ 80 గ్రాములను ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఎడిఎ బి.రవిబాబు, ఏవో బి.సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఈ వానతో పంటలకు నష్టం లేదు : ఎడిఎ

ప్రజాశక్తి - మాచర్ల : ప్రస్తుత తమ పరిధిలోని ఐదు మండలాల్లో పెద్దగా నష్టం వాటిల్లలేని మాచర్ల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఎడిఎ) జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రత్తి పంట 90 శాతం పూర్తయిందని, కంది, మిర్చి, వరి, మొక్కజొన్న, పండ్ల తోటలకు వర్షాలు చేటు చేటుచేయలేదని చెప్పారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పైర్లకు తప్పనిసరిగా సూక్ష్మ పోషకాలు అందించాలని, తెగుళ్ల మందులు కూడా వాడాలని రైతులకు సూచించారు. ఏమైనా సమస్యలుంటే వ్యవసాయాధికారులను కలసి సలహాలు తీసుకోవాలని కోరారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జిల్లాలో మూడ్రోజులపాటు వర్ష హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (08647 252999) ఏర్పాటు చేశామన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలను తాకొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌కు సంప్రదించాలన్నారు.

మనువాద దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - మాచర్ల : భారతదేశంలో రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని, దానిని అడ్డుకొనేందుకు మనువాద శక్తులు రాజ్యాగంపై దాడి చేస్తున్నాయని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక మదర్‌థెరిస్సా సెంటర్లో ప్రజాసంఘాల నాయకులతో కలసి మనువాద దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మతోన్మాద శక్తులు అధికారం చేపట్టిననాటి నుండి మైనార్టీ, బడుగుబలహీన వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ సమాజాన్ని విడదీసి, మైనార్టీలను బూచులుగా చూపిస్తూ ఎన్నికల్లో లబ్ధిపొంది అధికారంలోకి వస్తున్నారని వివరించారు. ఈ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, రాజ్యాంగాన్ని కాపా డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి.సత్యనారా యణ, సిపిఐ నాయకులు బాబురావు, శివయ్య, గాలెయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, ప్రభావతి, సరళకుమారి పాల్గొన్నారు.

ఎన్జీజీవో అధ్యక్షునిగా ఖాసిం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాచర్ల తాలూకా అధ్యక్షునిగా షేక్ మహ్మద్ పెద్ద ఖాసిం ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఏపీఎన్జీజీవో హోమ్‌లో ఎన్నికల అధికారి ఎం.రామయ్య పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో 16 మంది సభ్యులతో కూడిన అసోసియేషన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా టి.నాగేశ్వరరావు, కోశాధికారిగా కె.సుశీల, సహాధ్యక్షులుగా ఆర్.శ్రీధర్‌బాబు, ఉపాధ్యక్షులుగా కె.కిషోర్, షేక్ నాగూర్ బాష, డి.శేషబ్రహ్మాచారి, వి.మకత్లాల్ లాలూనాయక్, వుమెన్ వింగ్ ఉపాధ్యక్షులుగా బి.అలివేలు మంగమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రామనాయక్, సహాయక కార్యదర్శులుగా పాదం విజయకుమార్, డి.మురళీధర్, ఐ.అనిల్ కుమార్, బి.నాగేశ్వరరావు, మహిళ సహాయక కార్యదర్శిగా బి.లిల్లీపుష్పం, డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఉట్ల బాలశౌరి ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ, గుంటూరు సిటీ అధ్యక్షుడు ఎస్పీఎ సూరి, పల్నాడు జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ ఎం.రామకృష్ణ, కన్వీనర్ నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, అప్పారావు పాల్గొన్నారు. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాల పరిధిలోని 640 మంది ఉద్యోగస్తులకు సంబంధించి ఎన్నిక నిర్వహించారు.

స్కానింగ్ సెంటర్‌లో తనిఖీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లిలోని ఏరియా ఆస్పత్రిలో స్కానింగ్ కేంద్రాన్ని సత్తెనపల్లి డివిజన్ ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ ధర్మసింగ్‌శాస్త్రి గురువారం తనిఖీ చేశారు. పిసిపిఎన్డీటి చట్టప్రకారం పాటించాల్సిన నిబంధనలు, రికార్డులు పరిశీలించారు. ఇటీవల అమరావతి, అచ్చంపేట, సత్తెనపల్లిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ కేంద్రాల్లోనూ తనిఖీలు చేశారు.

217 మందికి టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పట్టాలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహాల పట్టాలను 217 మంది లబ్ధిదార్లకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గృహ సముదాయం వద్ద శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఇటీవల ఈ ఇళ్లను పరిశీలించి 23న ఇళ్ల పట్టాలను ఇస్తామని చెప్పామని, ఆ మాట ప్రకారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి పట్టాలివ్వడం సంతోషంగా ఉందని చెప్పారు. తాను ఎన్నో టిడ్కో ఇళ్లను చూశానని, అయితే పట్టణానికి అతి సమీపంలో మెరుగైన వసతులతో నిర్మించిన ఇళ్లను ఇక్కడే చూస్తున్నానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి వల్ల మరుగుదొడ్లు, డ్రెయినేజీ కాల్వలు, తాగునీరు, వాటర్‌ట్యాంక్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇళ్లు పొందిన వారంతా ఇక్కడే ఉంటే అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న గృహాలను త్వరితగతిన వాడుకలోకి తేవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు, ఆర్డీఓ మధులత, మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు, టిడ్కో ఎస్‌సి, ఈఈలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎన్‌లో ఫార్మసీ కోర్సులు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో గురువారం నుండి ఫార్మసీ కోర్సులు ప్రారంభమయ్యాయి. కళాశాల అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ – కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్ ఆధ్వర్యంలో ఫార్మసీ కోర్సులకు కేటాయించిన తరగతి గదులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫార్మసీ విద్యా రంగంలో నరసరావుపేట ప్రాంతం కొత్త మైలురాయిని చేరుకుందన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఫార్మసీ కోర్సులతో పల్నాడు ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు మరింత చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగంలో కీలకమైన ఫార్మసీ కోర్సుల ద్వారా విద్యార్థులు నైపుణ్యం సాధించి, సమాజానికి సేవ చేయాలన్నారు. విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలు, అనుభవజ్ఞులైన బోధకులు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. కపిలవాయి విజయ్ కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ లాభాపేక్షకు తావు లేకుండా ఉన్నత ఆశయంతో కళాశాల నిర్వహిస్తున్నామన్నారు. ఫార్మసీ కోర్సుల ప్రవేశంతో విద్యార్థులకు కొత్త అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో నిత్యం వైద్యసేవలు అందాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24x7 వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. షిఫ్టుల వారీగా విధులు కేటాయించి స్టాఫ్ నర్సులు అన్ని వేళలా డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నరసరావుపేటలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య శాఖపై గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలు మెరుగుపరిచేందుకు మండలాల వారీగా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు, కొరత ఉన్నా ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. చెంచులకు ఆరోగ్యశ్రీ, జన ఆరోగ్య యోజన కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి, డీసీహెచ్ఎస్ ప్రసూన, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె.ముత్తయ్య పాల్గొన్నారు.

కార్తీక మాసంలో ఆలయాల వద్ద ఏర్పాట్లపై సమీక్ష

కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్‌తోపాటు ఎస్పీ బి.కృష్ణారావు సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ దేవాలయాలైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం, అమరావతి, దైద, మల్లేశ్వరస్వామీ దేవాలయం, చేజర్ల ఆలయాలకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్ద ఆలయాలకుతాకిడి ఎక్కువగా ఉంటుందని, తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. రాకపోకలకు, అన్నదానానికి, ప్రసాదానికి, దర్శనానికి, తాగునీటికి,

పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి ఆలయంలో మెడికల్ క్యాంపులు, బస్సు సౌకర్యం నిరంతర విద్యుత్, సిసి కెమెరాలు, వర్షాలను తట్టుకునేలా టెంట్లు వేయాలని ఆదేశించారు. నదులు వెంట ఉన్న ఆలయాలకు భద్రత పెంచేందుకు, తగిన పోలీస్ సౌకర్యం, క్యూ లైన్స్, పడవలు, గజఈత గాళ్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక క్యూలైన్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎ.మురళి, అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీఓలు, డిఎస్‌పిలు, దేవాదాయ శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

మహాసభలో ప్రసంగిస్తున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, మహాసభకు హాజరైన కార్మికులు

కార్మికవర్గ వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలు

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు , 25 మందితో నూతన కమిటీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్ఎస్ చంగయ్య, శ్రీనివాసరావు ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సంఘటితమై ఉద్యమించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ జి సుబ్బారావు నగర్‌లో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 12వ జిల్లా మహాసభ జరిగింది. మహా సభకు అధ్యక్ష వర్గంగా ఆర్ వేణు, వి వెంగమ్మ వ్యవహరించారు. ఉమామహేశ్వరరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటినప్పటికీ ఇంతవరకు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 12వ పిఆర్‌సి గురించి చెప్పడం లేదని, పని భారం పెంచే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. పనిగంటలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రిని, మున్సిపల్ శాఖ మంత్రిని అనేక పర్యాయములు కలిసినప్పటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాదిమంది కార్మికులను, ఉద్యోగులను తొలగించారని, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను కూటమి ప్రభుత్వం బలపరుస్తుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ మద్దతు తెలియజేసిందని, ఇలాంటి విధానాలపై రానున్న కాలంలో కలిసి వచ్చే సంఘాలతో ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏడు సంవత్సరాల క్రితం పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచారని, అప్పటినుండి ఇప్పటి వరకు వేతనాలు పెంచలేదని విమర్శించారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని అన్నారు. ఇది గాక ఆప్కాస్ సంస్థను రద్దుచేసి కాంట్రాక్టర్ వ్యవస్థను తీసుకువచ్చేందుకు చంద్రబాబు నాయుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్ల చేతిలోకి వెళితే నెల నెల వేతనాలు చెల్లించే విధానం ఉండదని అన్నారు. రానున్న కాలంలో పారిశుధ్య కార్మికుల సమస్యలపై, వేతనాల పెంపుపై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. రానున్న కాలంలో కార్మిక వర్గంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక పాలకవర్గాలపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మిక వర్గ వ్యతిరేకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినప్పటికీ కార్మికవర్గానికి అనుకూ లంగా ఏ నిర్ణయం చేయలేదని విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు వేతనాలు పెంచుకుంటున్నారు గానీ, కార్మికు లకు వేతనాలు పెంచడానికి ఎలాంటి నిర్ణయం చేయడం లేదని విమర్శించారు. కార్మిక వర్గాన్ని దోచుకునే దానిలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఒకటేనని అన్నారు. జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి ముత్యాలరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి ప్రసంగించారు. తొలుత సిఐటియు జెండాను యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి రామచంద్రరావు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్

కలిసినప్పటికీ

సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించిన యూనియన్ గౌరవ అధ్యక్షులు పి రామచంద్రరావు

నూతన కమిటీ

చెంగయ్య, ఎం రవి, బి వెంకటేశ్వరరావు, పల్లె కృష్ణ, యు దుర్గారావు, శివ పార్వతి, హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 25 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఎస్ చెంగయ్య, అధ్యక్షులుగా పి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వై మంగయ్య, తోకల బాబు, కార్యదర్శిగా సిహెచ్ పార్వతి, బి ముత్యాలరావు, మంగళగిరి పద్మ ఎన్నికయ్యారు. ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవగేయాలను ఆలపించారు. గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు అమరులైన వారికి మహాసభ సంతాపం తెలియజేసింది.

ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలకు దశలవారీ ఆందోళన : సిపిఎం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనిచో దశలవారీగా ఆందోళన చేస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం ఎం చలపతిరావు అధ్యక్షతన జరిగింది. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి ఎమ్మెల్యే లోకేష్ ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి మంగళగిరి నియోజక వర్గంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని వాగ్దానం చేశారని అన్నారు. వాగ్దానమే కాకుండా తాడేపల్లి పరిధిలో శిలాఫలకాన్ని సైతం ఆవిష్కరించారని అన్నారు. అధికారం వచ్చి 17 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకుంటే పేదలను కూడగట్టి దశలవారీగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. మంగళగిరి నియోజకవర్గంలో కమ్యూనిస్టులు దీర్ఘకాలక పోరాటాల ఫలితంగా 40 వేలమంది కుటుంబాలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్ల కొందరికి పట్టాలు వచ్చాయని మిగిలిన పేదలకు కూడా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం ఈ నెల 17న కార్పొరేషన్ కార్యాలయ పరిధిలో వేలాదిమంది పేదలు కమిషనర్‌కు అర్జీలు ఇచ్చారని వెంటనే వారు ఇచ్చిన అర్జీలకు రసీదులు ఇవ్వాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్ మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. వర్షాలు పడితే రోడ్లు జలమయం అవుతున్నాయని, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు. పట్టణంలో రాజీవ్ గృహకల్ప ఇళ్లు శిథిలావస్థలో ఉన్నాయని, మరమ్మతులకు నిధులు కేటాయించామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. టిడ్కో గృహాలలోకి వర్షాలు పడ్డప్పుడు నీరు చేరుతుందని, వాటిని తొలగించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ నాయకులు ఎం నాగేశ్వరావు, కే శ్రీనివాసరావు, పి రామచంద్రరావు, ఎస్ గణేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

25న తెనాలిలో పాలరైతుల మహాసభ

ప్రజాశక్తి - మేడికొండూరు

పాల రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు 25వ తేదీన తెనాలి ఐతానగర్ లో పాలరైతుల ప్రథమ జిల్లా మహాసభ జరుగుతుందని పాల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి రామకృష్ణ కోరారు. గురు వారం మండల కేంద్రమైన మేడికొండూరు పాలకేంద్రం వద్ద పాడి రైతులతో ఆయన మాట్లాడారు. వ్యవసాయం కష్ట దశలో ఉన్న పరిస్థితులకు తోడు రైతుకు పాడి పరిశ్రమ అనేది, చేదోడు, వాదోడుగా ఉంటుందని గుర్తు చేశారు. అందువల్ల ప్రభుత్వం ప్రతి లీటర్ కు రూ.ఐదు ఇవ్వాలి అని అన్నారు. డెయిరీ ఇప్పుడున్న రేటుకు రూ. పది పెంచాలన్నారు. పాడిపశువులకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలి అని, విదేశాల నుండి పాల ఉత్పత్తులను దిగుమతి నిషేధించాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో రెండు గేదెలను, లేక ఆవులను పోషించే రైతును ఉపాధి హామీ పథకం లో చేర్చాల న్నారు. ప్రైవేటు డైరీలపై నియంత్రణ ఉండేలా ఈ సమస్యలపై చర్చించేందుకు శనివారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న మహాసభకు పాడి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

మహాసభ కరపత్రాలు పంపిణీ చేస్తున్న బి రామకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రెవెన్యూ అంశాలు తహసిల్దార్‌కు తెలిసి ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

మండలంలో ప్రతి రెవెన్యూ అంశం తహసిల్దార్‌కు తెలిసి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు.తెనాలి రెవెన్యూ డివిజన్ రెవెన్యూ అధికారుల సమావేశం గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలపట్ల ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన అంశం పట్ల తహసీల్దార్లు పూర్తి బాధ్యతాయుతంగా ఉంటూ, ప్రతీ అంశం పట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సానుకూల దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రజలు గ్రీవెన్స్‌లో ఇచ్చిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలన్నారు. ప్రజలు నమ్మకం తో వస్తారని, వారి సమస్యకు సానుకూలంగా స్పందించి పూర్తి శ్రద్ధ వహించి వారిలో నమ్మకాన్ని కల్పించాలన్నారు. ప్రజలు అర్జీలు సమర్పించేటప్పుడే అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, అవసరం అయితే వాటిని పొందుపరచాలన్నారు. సమస్యల పట్ల ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పట్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మ్యుటేషన్‌లో ఎటువంటి పిర్యాదులు ఉండరాదని అన్నారు. ఫారం 8లో నోటీసులు జారీచేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా పక్కాగా ముందస్తుగా ఇవ్వాలని చెప్పారు. వి.ఆర్.ఓ లు, సర్వేయర్లు గ్రామ సభల నిర్వహణలో సక్రమంగా చేపట్టే విధంగా పర్యవేక్షణ జరగాలని అన్నారు. ఐ.వి.ఆర్.ఎస్‌లో మ్యుటేషన్ పట్ల ప్రజల స్పందన సైతం ప్రభుత్వం కోరడం జరుగుతోందని, ప్రతికూల స్పందన ప్రజల నుండి రాకూడదని, అనవసరంగా దస్త్రాలు పదే పదే దీర్ఘకాలం నడవరాదని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ ఎన్ఎస్కె.ఖాజావలి, సబ్ కలెక్టర్ సంజన సిన్హా, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

శ్రీవిజేత సేవాసమితి అంతిమ సంస్కార వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీవిజేతా సేవాసమితి వారి అంతిమ సంస్కార ఉచిత నూతన వాహనాన్ని గురవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ చీఫ్ స్పోక్స్‌పర్సన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ, వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. శ్రీవిజేత సేవా సమితి అధ్యక్షులు చెరుకూరి శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధర్మచరణ్ మాట్లాడుతూ విజేత సేవాసమితి ఆధ్వర్యంలో కోవిడ్ సమయంలో చనిపోయిన ఎంతోమంది అనాథలకు దహన సంస్కారం చేయడంలోనూ, పేదవారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టటం జరిగిందన్నారు. ఉచిత అంతిమ సంస్కార వాహన డ్రైవర్‌కు నెలవారి జీతం తమ సంస్థ ద్వారా చెల్లిస్తామని చెప్పారు. జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ అంతిమ సంస్కారాలు చేయలేని పేదవారికి అయ్యే ఖర్చులు తాము చెల్లిస్తామని చెప్పారు. శ్రీహరి మాట్లాడుతూ శ్రీవిజేత సేవా సమితి భవన నిర్మాణానికి జయప్రకాశ్ నారాయణ ఆర్థిక సహాయం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అడప మాణిక్యాలరావు, జనసేన నాయకులు షేక్.మధులాల్, బిజెపి ప్రధాన కార్యదర్శి బాదం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి: చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలో రైతులు ఉద్యాన పంటలను సాగు చేసే విధంగా అధికారులు ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు సూచించారు. గురువారం వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధిక ఆదాయం ఇచ్చే పంటలైన పండ్లు కూరగాయలు సుగంధ ద్రవ్యాలు వంటి పంటలను రైతులు సాగు చేసే విధంగా అధికారులు అవగాహన కలిగించి ప్రోత్సహించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యాన పంటలకు, పరికరాలకు అందిస్తున్న రాయితీలు అంటే పథకాలను రైతులకు వివరించాలని కోరారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి రాయితీ నిధులు ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యాన పంటలతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు రైతులు ఆర్జించవచ్చని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చి దిద్దటమే తమ ధ్యేయమని, అధికారులు సహకరించి రైతుల్లో అవగాహన పెంపొందించాలని వివరించారు. వినుకొండ నియోజకవర్గంలో ఈ సీజన్ పూర్తయ్యే నాటికి 17వేల ఎకరాలలో ఉద్యానవన పంటలు కొత్తగా వేయించాలని ఉద్యాన, అనుబంధ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జీవీ, ఎన్ఎస్‌పి స్థలాన్ని పరిశీలిస్తున్న జీవీ

ఎన్ఎస్‌పి స్థల పరిశీలన..

స్థానిక నరసరావుపేట రోడ్డులోని 22 ఎకరాల ఎన్ఎస్‌పి స్థలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఏ అధికారులతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్, జి.వి.ఆంజనేయులు గురువారం స్థల పరిశీలన చేశారు. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్, ప్రభుత్వ కార్యా లయాలు, స్టేడియం, తదితర భవన నిర్మాణాలకు స్థలం కేటాయింపు పై అధికారులు చీఫ్ విప్ జీవితో చర్చించారు. ఎన్ఎస్‌పి స్థలం అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి త్వరలో నిర్మాణ పనులు చేపట్టేందుకు చీఫ్ విప్ జీవి అంచనాలతో ప్రణాళిక సిద్ధం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. రెయిన్‌బో యాడ్స్ వారి సహకారంతో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్సు షెల్టర్ నిర్మించామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ లో ఎటువంటి అసాంఘికకార్యకలాపాలు జరగకుండా చూడాలని పట్టణ పోలీసలను ఆదేశించారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆనంద్ బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ కుమార్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట అంబిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణ సీఐగా వెంకటరమణ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ నూతన సీఐగా టి. వెంకటరమణ గురువారం బాధ్యతలను చేపట్టారు. వెంకటరమణ ఎస్ఐగా పని చేస్తూ ప్రమోషన్ లో భాగంగా సిఐ గా వచ్చారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణకు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పలు పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు సీఐగా పనిచేసిన ప్రభాకర్‌రావు వి ఆర్ కు బదిలీ అయ్యారు.

పోటీలకు ఎంపికైన రాయ్ ధిధాన్ష్,

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక జివిఐటి పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి రాయ్ రిధాన్ష్, స్థానిక మోడరన్ స్టెల్లార్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. జస్వంత్ అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. అర్హతను సాధించానని చైర్మన్ పారేపల్లి ఉదయ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవాలో ఈ నెల 26వ తేదీన కరసవాడ పూస పెద్దెం ఇండోర్ స్టేడియంలో జరిగే అంతర్జా తీయ కరాటే పోటీలలో రాయ్ రిధాన్ష్ అర్హత సాధించాడ న్నారు. ఈ విద్యార్థినిని ప్రిన్సిపాల్ దేవులపల్లి ఫణికుమార్, కరాటే ఉపాధ్యాయులు భోజనపల్లి రాజ, ఉపాధ్యాయులు అత్యున్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించి అభినందనలు తెలిపారు. అలాగే 10వ తరగతి చదువున్న డి.జస్వంత్ అర్హత సాధిచారని తెలిపారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మీ ప్రసూన, డైరెక్టర్ చేబ్రోలు మహేష్, కరాటే మాస్టర్ బాలు, ఉపాధ్యాయులు అభినందలు తెలిపిన వారిలో ఉన్నారు.

పోలిశెట్టి పిచ్చయ్య సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సేవాతత్పురుడు పోలిశెట్టి పిచ్చయ్య సేవలు అభినందనీయమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అన్నారు. గురువారం పోలిశెట్టి పిచ్చయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిఎస్ఆర్ కళ్యాణ మండపంలో పేదలకు వస్త్ర దానం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్ హాజరై పేదలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా మదర్ సాహెబ్ మాట్లాడుతూ పోలిశెట్టి పిచ్చయ్య పేదల కోసం గత 20 సంవత్సరాల నుంచి తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించడం, అలానే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి లక్ష్మీ రాఘవమ్మ, డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ రమ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాంగా చెన్నకేశవరావు, బచ్చు రామ సుబ్బారావు, న్యాయవాది జల్లా నాగేశ్వరరావు, పలు సేవా సంస్థ సభ్యులు పాల్గని పిచ్చయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పిచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

పిచ్చయ్యతో కలసి వస్త్రదానం చేస్తున్న చైర్మన్ మదార్

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - రెంటచింతల

ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఆటలు దోహదపడతాయని మండల కేంద్రమైన రెంటచింతలలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ గోవింద్ బాలస్వామి అన్నారు. సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తానుచింతల శ్యామ్ కుమార్, మామిడి యశ్విన్ ఎస్‌జిఎఫ్ (స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్) అండర్ 14 కేటగిరిలో డివిజన్ స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను, పిఈటి సురేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. దుర్గాప్రసాద్, రాష్ట్ర టిఎన్‌యుసి అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మక్కపేట రాంబాబు, వి.శీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శేష సాయి, ఫాతిమా మర్రెడ్డి, బాలశౌరి శౌరయ్య, టి.శ్రీను, జైపాల్, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

సర్వే సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

కౌశలం సర్వే, ఇతర సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని పెదకూరపాడు ఎంపీడీవో సాయి లీల కోరారు. గురువారం పెదకూరపాడు గ్రామపంచాయతీ నందు గ్రామ సచివాలయం 1, 2, 3 నందు గల సచివాలయ సిబ్బందితో కౌశలం సర్వే గురించి సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు. సర్వేపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి మూడు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు

డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - మాచర్ల

డయల్ యువర్ మాచర్ల డిఎం కార్యక్రమం మాచర్ల డిపోలో గురువారం జరిగింది. డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయల్ యువర్ మాచర్ల డిఎంకు 23 ఫిర్యాదులను, సమస్యలను ఫోన్ ద్వారా ఫిర్యాదుదారులు తెలిపినట్లు వివరించారు. మాచర్ల టు కర్నూలు బస్సు పునరుద్ధరించాలని ఎక్కువ మంది తమ ఫిర్యాదులో పేర్కొన్నారని, సమస్యలను ఉన్నతాధికారుల దఅష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని డిపో మేనేజర్ వీరస్వామి స్పష్టం చేశారు.

అన్నదానం మహాదానం

ప్రజాశక్తి - రెంటచింతల

సమాజంలోని ప్రతి ఒక్కరికి ఏ లోటు లేకుండా ఆహారం దొరుకుతుందంటే సాక్షాత్తు శివానుగ్రహం కారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి వార్ల ఆలయంలో రెండవరోజైన గురువారం బోడపాటి రామకఅష్ణ, కోటేశ్వరీ, కోలా శివారెడ్డి శ్రీలక్ష్మీ దంపతులు వేయి మందికి అన్నదానం చేశారు. వివిధ రకాల పూజలతో పాటు హెూమం పూజారి శర్మ నేతఅత్వంలో నిర్వహించారు. 5 ఒత్తులతో దీపారాధన చేశారు. ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జీవి.శివయ్య, బోర్డు మెంబర్లు, ఈవో గాదే రామిరెడ్డి, ప్రభురాజ్ యాదవ్ ,లింగయ్య యాదవ్, నీలం మల్లయ్య,గొట్టం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ యరమల రామచంద్రా రెడ్డి

మాచర్లకు పెట్టుబడులు తీసుకురండి..

ప్రజాశక్తి - మాచర్ల

కొన్ని నెలలుగా రాష్ట్రంలో పెట్టుబడులు రావటం వింటున్నామని, దాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, కానీ మాచర్ల నియోజకవర్గంలో ఒక్క పైసా కూడా పెట్టుబడి వస్తున్నట్టు, తెస్తున్నట్టు, కనపడట్లేదు, వినపటల్లేదని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అధికారం చేపట్టిన తరువాత సీఎం సార్ రెండో మారు మాచర్లకు వస్తున్నారని, మాచర్లకు పెట్టుబడులు తెచ్చి పరిశ్రమలు స్థాపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాచర్ల కు ఉన్న ఫ్యాక్షన్ మచ్చ పోవాలంటే పారిశ్రామికంగా అభివఅద్ధి చెందాలని, దానికి మీ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరావు, గాదె పుల్లారెడ్డి, జిల్లా కార్యదర్సులు రాగిడి బాబు, షేక్ బాబు, కిన్నెర అచ్చయ్య పాల్గన్నారు.

రేపు పెన్షనర్ల సర్వసభ్య సమావేశం...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శనివారం నరసరావుపేట పట్టణం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో పల్నాడు జిల్లా పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షులు మానం సుబ్బారావు, కార్యదర్శి సి.సి ఆదెయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణతో పాటు నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా పరిధి లోని శాఖల అధ్యక్ష్య, కార్యదర్శులు, సభ్యులు, జిల్లా కార్యవర్గం, పెన్షనర్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజలకు అందుబాలో ఉండాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి పట్టణం 10వ వార్డు నందు ముఖ్య నాయకులతో మరియు సచివాలయ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహంచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నర కాలంలోనే రెండు కోట్ల రూపాయలతో వార్డులో అభివఅద్ధి పనులు చేశామని చెప్పారు.వార్డు లో శానిటేషన్ పై ప్రత్యేక దఅష్టి పెట్టాలి అధికారులను ఆదేశించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి వివరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో కంట్రోల్ రూం ఏర్పాటు

మాట్లాడుతున్న తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

ప్రజాశక్తి - తెనాలి

భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ చెప్పారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందించేందుకు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వార్డ్ రెవెన్యూ సెక్రటరీ వి గిరీష్ కుమార్ అందుబాటులో ఉంటారని, 88971 28708 నెంబర్‌కు, అలాగే రాత్రి 8 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు వార్డ్ రెవెన్యూ సెక్రటరీ ఎం.మహేష్ అందుబాటులో ఉంటారని, 99517 12057 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. భారీ వర్షాలకు ప్రజలు అనవసరంగా బయటికి వెళ్ళకూడదని, చెట్ల కింద నిలుచోవడం కాని, వర్షంలో ఫోనులు మాట్లాడటం కాని చేయకూడదన్నారు. కంట్రోల్ రూమ్ కు వచ్చిన సమాచారాన్ని సిఎస్ఆర్ఐ వి.జాన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. అలాగే వీఆర్వోలు తమ పరిధిలో కచ్చితంగా అందుబాటులో ఉండాలని, విద్యుత్ సిబ్బంది కూడా సమస్యలపై స్పందించే విధంగా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

మున్సిపల్ కార్యాలయంలో..

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కె.రామ అప్పలనాయుడు తెలిపారు. పురసేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, భారీ వర్షాల కారణంగా పట్టణ పరిధిలోని శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1800 42 56468 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా గురువారం తెలిపారు. వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు కూలిపోవచ్చని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఆయన హెచ్చరించారు. వర్షాల ప్రభావంతో ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడిన ట్లయితే తక్షణ సమాచారం అందించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక కాల్‌సెంటర్ నంబర్లు 7093912653, 08645-295193 ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ముంపు, ప్రమాదకర భవనాలు, గోడలు, స్థంభాలు కనిపించిన వెంటనే సమీప సచివాలయం ద్వారా గాని, కాల్‌సెంటర్ ద్వారా గాని సమాచారం అందిస్తే తగిన చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

జోరువానలోనూ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

జోరున కురుస్తున్న వర్షం, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పట్టుదల ముందు వెలవెలబోయింది. అల్పపీడనం ప్రభావంతో గురువారం తెల్లవారుజాము నుంచే వర్షం మొదలైంది. యధావిధిగానే కార్మికులు ఒక్కొక్కరు దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు. కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 324 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, దామవరపు నాగేశ్వరావు, షేక్ ఆసిఫ్, బి.సూర్యప్రకాష్, దర్శి మాణిక్యారావు ప్రారంభించారు. దీక్షల్లో ఏనుగుల సాంబశివరావు, రమాదేవి, ఈదులమూడి శరమ్మా, తుపాకుల నాగేశ్వరావు, మండేపూడి. ఆశీర్వాదం కూర్చున్నారు. పలువురు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జి.ఈశ్వరయ్యను గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాస్, సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య దాసరి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధిపథంలో పయనించేందుకు కృషి చేయాలని కోరారు.

లక్ష్మీరాజ్యంకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

అన్నే లక్ష్మీరాజ్యంకు ఘన నివాళులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి హాస్పటల్ రోడ్డులో ప్రముఖ వైద్యులు డాక్టర్ అన్నే సూర్యజీరావు భార్య లక్ష్మీరాజ్యం బుధవారం సాయంత్రం మృతిచెందారు. గురువారం ఆమె మృతదేహాన్ని వివిధ రంగాల ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ ఆలూరి ప్రసాద్, అట్లూరి జయ పుష్ప కుమార్, అన్నపురెడ్డి రామకఅష్ణారెడ్డి, డాక్టర్ సీతారామరెడ్డి, అన్నే సాంబశివరావు, నిమ్మగడ్డ రమేష్, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, అన్నే నందకిషోర్, శేషారావు, డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ఆలూరు విజయలక్ష్మి, రాయపాటి వెంకటేశ్వరరావు, అన్నే తారక రమేష్ నివాళులర్పించారు.

గుంతలు పూడ్చివేత - 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈనెల 20వ తేదీన ప్రజాశక్తి జిల్లా ఎడిషన్‌లో ప్రచురితమైన 'గుంతలు పూడ్చండి మహాప్రభో" అన్న వార్తకు అధికారులు స్పందించారు. గురువారం జెసిబితో రోడ్డు పైన గుంతలను పూడ్చి వేశారు. భారీ వాహనాల రాకపోకల వల్ల రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు - రాయపూడి మధ్య ప్రధాన రహదారిపై గుంతలు పడ్డాయి.దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులు గుంతల పూడ్చివేతకు చర్యలు చేపట్టారు.

గుంతను పూడ్చుతున్న అధికారులు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పిలక, లేత దశలో ఉన్న వరిచేలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల రైతులు పంటలను కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.విజయబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వాతావరణ పరిస్థితులు డెల్టా రైతులను ఇప్పటికే రెండుసార్లు నష్టాలకు గురి చేశాయి. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన అకాల వర్షాలకు ప్రారంభంలోనే రెండుసార్లు ఎద పద్ధతిన ధాన్యం విత్తుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఇంకా కొనసాగినట్లయితే వరి పంటపై తీవ్ర ప్రభావం ఉంటుందని అన్నారు. వాతావరణ శాఖ జారీ చేసిన బులిటెన్ ప్రకారం నెల చివరి వరకు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు ప్రకటిస్తున్నది. దీనితో చేలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సలహాని ఇచ్చారు. ప్రస్తుతం వరి మండల పరిధిలోని అధిక ప్రాంతాలలో పిలక దశలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పంట పొలాలలో మురుగునీరు నిల్వ లేకుండా చేలలో నీరు ఎప్పటికప్పుడు పంపి వేయాలని రైతులను కోరారు. మినప పెసర చేలలో కూడా నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపించి వేయాలని సూచించారు. చేలలో నీరు బయటకు పంపించే క్రమంలో జలవనరుల శాఖ అధికారులు డెల్టా ప్రధాన కాలువతో పాటు పంట కాలువలలో విడుదల చేసే నీటి పరిమాణాన్ని తగ్గించి వేశారు. ఇప్పటివరకు కురిసిన వర్షాల వలన పంటలకు ప్రమాదం ఏమీ లేదని ఇక ముందు కూడా వర్షాలు కొనసాగినట్లయితే పంటపై దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలు ఉంటాయని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం వరకు మండల కేంద్రం దుగ్గిరాలలో 74.6 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు రికార్డు అయినది. మధ్యాహ్నం వరకు వర్షం కురుస్తూనే ఉన్నది.

ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలో పలు గ్రామాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 0.6 సంవత్సరాల పిల్లలకు ఆధార్ కార్డు లేనిచో నూతనంగా ఆధార్ కార్డులు తీసుకోవచ్చని, 6 నుంచి 15 సంవత్సరాల చదువుకునే విద్యార్థులకు ఆధార్ కార్డులో పేరు కానీ పుట్టిన తేదీ కానీ ఆధార్ అప్డేట్ బయోమెట్రిక్ ఆధార్ సంబంధిత సర్వీసులను ఉపయోగించు కొనుటకు పలు గ్రామాలలో ఎర్రగుంట్లపాడు సచివాలయంలో 23 నుండి 25 వరకు, 113 తాళ్లూరు సచివాల యంలో 27 నుంచి 30 వరకు, మునగపాడు హైస్కూల్లో 23 నుండి 25 వరకు నుదురుపాడు హైస్కూల్లో 27 నుండి 30 వరకు వేములూరుపాడు హైస్కూల్లో 23 నుండి 30 వరకు ఫిరంగిపారం సెంట్ పాల్స్ హైస్కూల్లో 23 నుండి 30 వరకు జరుగుతాయని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని తోట్లవారిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన రామయ్య కుటుంబ సభ్యులకు స్థానిక టిడి నాయకులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. 42 సంవత్సరాల వయసులో ఇంటి అవసరాల కోసం సంపాదించి వ్యక్తి కోల్పోవడం ఆ కుటుంబం విషాదంలో మునిగింది. స్థానికులు తమ వంతు సహకారంగా పార్టీ కార్యకర్తలుగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నాయకత్వంలో గ్రామస్తులు కలిసి రామయ్య మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం చేశారు. టిడిపి నాయకులు గుడిపూడి అశోక్ ప్రేరణతో పార్టీ కార్యకర్తలు ఆతోట నవీన్, మువ్వా రాంబాబు, విజేందర్ రావు, అంకమ్మరావు, సుబ్బారావు, వినోద్, చంటి సాయంచేసిన వారిలో ఉన్నారు.

అంగన్‌వాడీ భవనం మూసివేత

అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక సుగాలి కాలనీలో శిథిలావస్థ లో ఉన్న అంగన్వాడి భవనాన్ని మూసివేసి అందులో ఉన్న పిల్లలను వెంటనే కమిటీ హాల్ లోనికి మార్చాలని స్థానిక ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు అధికారులను కోరారు. గురువారం ఆయన సుగాలి కాలనీలో పర్యటించారు. పెచ్చులూడి శిజలావస్థలో ఉన్న అంగన్వాడి భవనాన్ని పరిశీలించిన అనంతరం అంగన్వాడి భవనం కాలం చెల్లిపోయింది అని ఇది పిల్లలకు సురక్షితం కాదని వెంటనే మార్చి వేయాలన్నారు. కాలనీలో ఉన్న లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఈఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ గ్రామ కార్యదర్శి కె.వివేకానంద స్థానిక నాయకులు వెంకటేశ్వర నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదన

ప్రజాశక్తి - పెదనందిపాడు

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

గుంటూరు - పర్చూరు ప్రధాన రహదారి మరమ్మ తుల నిమిత్తం 8 కోట్ల నిధుల ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఆర్అండ్‌బి ఏఈఈ వి.సాయికృష్ణ తెలిపారు. గురువారం పెదనందిపాడు రెండవ వార్డ్ మెంబర్ వెలినేని శివయ్య రోడ్ల మరమ్మతుల గురించి పిజిఆర్ఎస్‌లో పెట్టిన పెట్టిన పిటిషన్ గురించి విచారణ నిమిత్తం వచ్చిన సాయికృష్ణ విలేకరులతో మాట్లాడారు. పత్తిపాడు, పెదనందిపాడు, వరగాని గ్రామాలలో అంతర్గత రోడ్లు ప్రత్యేకంగా నిర్మిస్తామని తెలిపారు. ఈ గ్రామాలకు సంబంధించి ఒక్కొక్క గ్రామానికి 40 లక్షల నిధులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. నిధుల మంజూరు అయిన వెంటనే రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు నయా ఉదారవాదం - అనంతర పరిణామాలు చర్చాగోష్టి

హాజరుకానున్న ప్రభాత్ పట్నాయక్

ప్రజాశక్తి - విజయవాడ

"నయా ఉదారవాదం - అనంతర పరిణామాలు" అన్న అంశంపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో చర్చా గోష్టి జరుగుతుంది. సోషల్ సైన్సెస్ ట్రస్ట్, ప్రోగ్రెసివ్ ఫోరం, ఎంబి వికె, మన మంచి పుస్తకం సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ చర్చాగోష్టిలో ప్రధాన వక్తగా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (న్యూఢిల్లీ) ఎమెరిటస్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ పాల్గొంటారు. జయప్రదం చేయాలని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వర్సిటీ దూరవిద్య యూజీ, పిజీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జూలై, ఆగస్టులో నిర్వహించిన పలు యూజీ, పీజీ కోర్సుల పరీక్ష ఫలితాలను వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సింహాచలం గురువారం విడుదల చేశారు. ఎంఎ ఎకనామిక్స్, బి ఎల్‌ఐసి, బిఏ, బీకాం, బిబిఎం పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్ ఆచార్య డి. రామ చంద్రన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, కోదండపాణి, సూపరింటెండెంట్ టంకశాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డైట్ కాలేజీలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు

బోయపాలెంలోని డైట్ కాలేజిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులలో డిప్యుటేషన్‌పై పని చేయటానికి మున్సిపల్, జెడ్పీ, ప్రభుత్వ యాజమాన్యాలలో పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత ఉన్న స్కూల్ అసిస్టెంట్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఫిలాసఫీ/సోషియాలజీ 1, తెలుగు 1, ఫైన్ ఆర్ట్స్ 1, సీనియర్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ 1, సీనియర్ లెక్చరర్ ఇన్ మ్యాథ్స్ 1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అక్టోబర్ 23 నుండి 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నవంబర్ 5 నుండి 8వ తేదీ వరకూ పరీక్షలు, 13న ఫలితాల వెల్లడి, 13, 15 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాల కోసం www.dietboyapalem.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని, లేదా కళాశాల అధ్యాపకులు కె.అజయ్‌కుమార్ (9440846046) నంబరులో సంప్రదించాలని సూచించారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు ప్రతి సబ్జెక్టుకూ విడిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిఇఒ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, సంబంధిత అధికారుల ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉన్న వారు అనర్హులన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ మినహాయించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఇన్‌సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ కోరారు. గురువారం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో డిఎస్సీ నిబంధనల ప్రకారం పరీక్షలు రాసి ఉత్తీర్ణులై ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఆతర్వాత అనేక పర్యాయాలు శిక్షణ కూడా పొందారన్నారు. కావున ఇన్ సర్వీసు టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభు త్వం ఈ మేరకు సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఆఫ్‌లైన్ శిక్షణలు, ఆన్‌లైన్ శిక్షణలతో టీచర్లు సతమతమై పోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో గతంలో టెట్ రాయని వారు టెట్ ఉత్తీర్ణత సాధించాలని సుప్రీం కోర్టు తీర్పుతో సీనియర్లు, మహిళా ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందు, కె.రంగారావు, కె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బోసుబాబు

నాటక రచనలు సందేశాత్మకంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

నాటకాలు వ్రాసే రచయితలు, ప్రదర్శనలు సమాజానికి మేలుకొలుపుగా సందేశాత్మకంగా ఉండాలని శ్రీమాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంచాల బోసుబాబు అన్నారు. కళాకౌముది డాక్టర్ జి.వందనం రాసిన 'గర్జించిన కొదమసింహాలు' నాటకం పుస్తకాలను గురువారం బ్రాడీపేటలోని కాలేజిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు టి.భాగ్యశ్రీ మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు, హింస, దోపిడీలకు వ్యతిరేకంగా రచయితలు నాటకాలు వ్రాయాలని అలాంటి ప్రదర్శనల ద్వారా చాలావరకు మార్పు జరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు. రచయిత డాక్టర్ వందనం మాట్లాడుతూ కళాకారులుగా భాగ్యశ్రీ డాక్టర్ బోసు బాబు దంపతులు చిన్నప్పటినుండి తనను ప్రోత్సహిస్తూ ఆదరిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిక్కాల రాజేష్, శ్రీధర్, వినయ్, ఎం.కెనడి, శ్రీహరి, తరుణ్, సుధాకర్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలి

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోను, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం పర్యటించారు. గురువారం ఉదయం నుండి వర్షాలు విస్తృతంగా కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పర్యటించారు. గుంటూరులోని మూడు వంతెనలు వద్ద, బ్రాడిపేట నాలుగవ లైన్ మీదుగా పర్యటించి పట్టాభిపురం అండర్ వే బ్రిడ్జి (కంకర గుంట బ్రిడ్జి)ని పరిశీలించారు. విపత్తుల సమయంలో జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిఎంసి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కువ వర్షాలు కురిసే సమయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని, ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. మురుగు నీటివ్యవస్థను మరింత పక్కాగా చేపట్టాలని సూచించారు. అనంతరం నంబూరు వద్ద బుడంపాడు కాలువను, గుంటూరు ఛానెల్, గుంటూరు నల్లాను పరిశీలించారు. గుంటూరు చానెల్, గుంటూరు నల్లా నుండి ప్రవాహం సక్రమంగా జరిగి, నంబూరు గ్రామానికి ఇబ్బంది లేకుండా ఉండటానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్‌ను ఆదేశించారు. నంబూరు వద్ద ఆక్రమణలు తొలగించటానికి చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓను ఆదేశించారు. కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు వాగు, కోటెళ్లవాగులను పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు గండి పడే అవకాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించి తగిన అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. నగరంలో చేపడుతున్న కార్యక్రమాలను నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు. కాలువలలో ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు మురుగునీటి పారుదలకు ఆటంకం కలుగ జేయకుండా 82 ప్రదేశాల్లో మెష్‌లను ఏర్పాటు చేశామన్నారు. జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ వెంకటరత్నం - బుడంపాడు కాలువ నీటి పారుదల వ్యవస్థను వివరించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు ఆగస్టులో కురిసిన వర్షాలకు రహదారులపైన నీరు ప్రవహించిందన్నారు. కంతేరు, కొప్పర, ఖాజా, కాకాని, జాతీయ రహదారిపై నుండి గుంటూరు చానెల్‌కు నీటి ప్రవాహం వస్తుందని, దాని నుండి గుంటూరు నల్లాకు ప్రవాహం వస్తుందని నంబూరు గ్రామస్తులు తెలిపారు. సరైన కాలువ వ్యవస్థ లేక అధిక వర్షాలు పడే సమయంలో గ్రామం చుట్టూ నీరు వస్తుందని, దాదాపు ఆరు వార్డుల గ్రామస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గ్రామంలో కనీసం ఒక బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించాల్సిన అవసరం ఉందని కోరారు. కాలువలోకి నీటి ప్రవాహం వెళ్ళే మార్గంలో కొన్ని ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించి నంబూరి కాలువలోకి నీరు పారుటకు ఒక కిలో మీటరు మేర కాలువను నిర్మించాలని కోరారు. గ్రామం మధ్యలో ఉన్న గుంటూరు చానెల్ రెండు వైపుల గట్టులను బలోపేతం చేయాలన్నారు. జాతీయ రహదారి నుండి తాడికొండ రహదారిలో ఎక్కువ వర్షాలు కురిస్తే కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద దాదాపు 15 అడుగుల మేర నీరు నిలుస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఎర్రవాగు ప్రవాహం తీవ్రంగా ఉంటుందని, ఆగస్టులో కురిసిన వర్షాలకు నిలువెత్తు నీటితో రహదారి మునిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీనివాసరావు, జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

మూడు వంతనెల వద్ద కాల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్

పిడుగుపాటుకు జాగ్రత్తలు పాటించండి

ప్రజాశక్తి-గుంటూరు

ఉరుములు, పిడుగుపాటు సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ సూచనలు గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నప్పుడు వీలైనంత మేరకు బయటి పనులు, కార్యక్రమాలకు వెళ్లవద్దని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశుకాపరులు, సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, లేదంటే రబ్బరు చెప్పులు వేసుకుని చెవులు మూసుకొని మోకాలిపై కూర్చోవాలని, ఇంట్లో ఉంటే కిటికీలు, తలుపులు మూసి వేయాలని, ఉరుముల శబ్దం ఆగిపోయిన తరువాత కూడ 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. అనుకోకుండా ఎవరైనా పిడుగు ప్రమాదానికి గురైతే సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని కోరారు. ఉరుములు, మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండకూడదన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటిపైన, ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదు. ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, ఛార్జెడ్ ఫోన్లు/మొబైల్స్ వినియోగించకూడదని తెలి పారు. పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండ టం లాంటివి చేయకూడదని, మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ ఫార్మర్స్‌కు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలన్నారు.

సిఆర్‌డిఎ కార్యాలయంలోకి కమిషనర్ కన్నబాబు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధానిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మించిన సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో సిఆర్‌డిఎ కమిషనర్ కె కన్నబాబు గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కన్నబాబుతో పాటు అడిషనల్ కమిషనర్ ఎ భార్గవ తేజ్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్ గోపాలకృష్ణారెడ్డి నూతన కార్యాల యంలో ప్రవేశించారు. కమిషనర్ 5 వ ఫ్లోర్, అడిషనల్ కమిషనర్ 3వ ఫ్లోర్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్ గోపాల కృష్ణారెడ్డి 5వ ఫ్లోర్ లోని తమ ఛాంబర్‌లోకి ప్రవేశించారు. కమిషనర్, అడిషనల్ కమిషనర్, ఈఎన్‌సిలకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంను ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 13న ప్రారంభించారు.

కమిషనర్ కన్నబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ్

వాలీబాల్ జిల్లా జట్టులో మహేంద్రకు చోటు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి సి.కె. జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థి కట్టెపోగు మాహేంద్ర క్రీడా రంగంలో ప్రతిభ చాటుతూ గుంటూరు జిల్లా జట్టులో స్థానం సంపాదిం చాడని ప్రిన్సిపాల్ అత్తోట రత్నబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న గుంటూరు ఉమెన్స్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 19 సెలక్షన్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరచిన మాహేంద్ర ఎంపిక అయ్యాడు. మాహేంద్ర ఈ నెల 28, 29, 30 తేదీలలో చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గుంటూరు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గంజి చిరంజీవి, ప్రెసిడెంట్ చింతక్రింది కనకయ్య, ప్రిన్సిపాల్ అత్తోట రత్నబాబు, ఫిజికల్ డైరెక్టర్ టి రవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు మాహేంద్రను అభినందించి, రాష్ట్రస్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న జెసి

వలస కుటుంబాల పిల్లలకు విద్యపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో గుంటూరు మిర్చి యార్డు సమీపంలో బీహార్, ఒరిస్సా ఉత్తరప్రదేశ్ , ఝార్ఖాండ్ తదితర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కుటుంబాలకు సంబంధించిన పిల్లలకు విద్యాభివృద్ధి అందించడం కోసం జిల్లా సంయుక్త కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తావ అధ్యక్షతన గురు వారం కలెక్టరేట్లో సీజన్ హాస్టల్ ఎన్జీవోల ఎంపిక కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ పిల్లల కోసం సెంటర్స్ బాధ్యతగా నిర్వహించాలని ప్రతిరోజూ కూడా వారికి విద్యను అందించాలని, వారి ప్రత్యేక ఆహార అలవాట్లు ప్రకారం భోజనం సదుపా యాలు కల్పించాలని, వారి భాషలోనే విద్య అందజేయాలని ప్రజలకు హాస్టల్ సౌకర్యంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పిల్లలకి సౌకర్యాలు కలగజేయాలని ఇన్ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్క ఎన్జీవో వారు కేటాయించిన పరిధిలో పూర్తిపారదర్శకంగా సెంటర్ నిర్వహించాలని కోరారు. అలాగే ఎవరినా కూడా ఇచ్చిన పరిధిలో సక్రమంగా నేర్పించకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కమిటీ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సి. వి రేణుక, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పద్మ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.